• బైక్ ర్యాలీకి బ్రహ్మరథం..

సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు పద్మారావునగర్‌లో మంగళహారతులతో స్వాగతం పలుకుతున్న ఆ పార్టీ మహిళా కార్యకర్తలు, బైక్ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు.
– బన్సీలాల్‌పేట్

• కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో

నివేదితను గెలిపించండి..

• మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి

• విజయోత్సవంలా బైక్ ర్యాలీ..
• భారీగా తరలివచ్చిన గులాబీ శ్రేణులు

కారు గుర్తుకు ఓటేయాలని ప్లకార్డు ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మడ్‌ఫోర్ట్ నుంచి బైక్ ర్యాలీని ప్రారంభించిన బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

కంటోన్మెంట్/మారేడ్‌పల్లి/బొల్లారం, మే 11 : కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆడబిడ్డను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని కోరారు. శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నకు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు నిర్వహించిన బైక్ ర్యాలీకి విశేష స్పందన లభించింది. వేలాదిగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. మడ్‌ఫోర్ట్ గ్రౌండ్స్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ నియోజకవర్గంలోని అన్ని వార్డులను కవర్ చేసేలా సాగింది. ర్యాలీ సందర్భంగా దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ నివేదిత సాయన్న ముందుకు సాగారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. 30 ఏళ్ల పాటు కంటోన్మెంట్ నియోజకవర్గానికి సాయన్న సేవలందించారని గుర్తుచేశారు. కంటోన్మెంట్‌తోపాటు మల్కాజిగిరి ఎంపీ ఎన్నికల్లోనూ గులాబీజెండాకు మద్దతు పలకాలని విన్నవించారు. బైక్ ర్యాలీని విజయవంతం చేసిన గులాబీశ్రేణులకు ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత కృతజ్ఞతలు తెలిపారు. ర్యాలీ విజయోత్సవంలా సాగిందని, కంటోన్మెంట్ ప్రజలంతా తనను ఆశీర్వదించాలని ఆమె కోరారు. ర్యాలీలో మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనిత ప్రభాకర్, నళిని కిరణ్, పాండుయాదవ్, భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్, లోకనాథ్, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల హరి, నర్సింహ ముదిరాజ్, పార్టీ వార్డుల అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా నేతలు, ఉద్యమకారులు, సాయన్న అభిమానులు పాల్గొన్నారు.

ప్రచార రథం నుంచి ప్రజలకు నమస్కరిస్తున్న బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి

కంటోన్మెంట్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ ఐదో వార్డు నాయకులు రావుల సతీశ్, తదితరులు – మారేడ్‌పల్లి

రెజిమెంటల్‌బజార్‌లో బైక్ ర్యాలీలో పాల్గొన్న మాజీ కోఆప్షన్ సభ్యుడు సీఎన్ నర్సింహ ముదిరాజ్, నాయకులు – మారేడ్‌పల్లి

బన్సీలాల్‌పేట్‌లో ప్రచారం నిర్వహించిన కార్పొరేటర్ హేమలత, నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్‌కుమార్ తదితరులు – బన్సీలాల్‌పేట్

అభివృద్ధి పనులు చేపట్టకుండా

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

• సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్
• పద్మారావును గెలిపించాలని కేఎల్ఎన్‌వై పార్కులో ప్రచారం

బేగంపేట్ మే 11: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ విమర్శించారు. శనివారం సనత్‌నగర్ లోని కేఎల్ఎన్‌వై పార్కులో ఆయన వాకర్స్, యోగా శిక్షకులను కలిసి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ...సనత్‌నగర్ నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల దీర్ఘ కాలిక సమస్యలను పరిష్కరించామన్నారు. నియోజకవర్గంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేశామన్నారు. కేఎల్ఎన్‌వై పార్కులో ఓపెన్ జిమ్‌తో పాటు యోగా శిక్షకుల కోసం విశాలమైన షెడ్డు నిర్మించినట్టు వివరించారు.

సనత్‌నగర్ కేఎల్ఎన్‌వై పార్కులో వాకర్స్‌ను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలల దాటుతున్నా ఇంత వరకు పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. ఎన్నికల అనంతరం పనులు చేపట్టేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఆయన పేర్కొన్నారు. ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి నియోజకవర్గం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. అభివృద్ధి పనులు జరగాలన్నా, సమస్యలు పరిష్కారం కావాలన్నా పద్మారావుగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, నాయకులు బాల్‌రెడ్డి, రమేశ్, యోగా గురువు కృష్ణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పార్కులో వాకర్స్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

మెట్టుగూడలో బీఆర్ఎస్ బైక్ ర్యాలీ

అడ్డగుట్ట/బన్సీలాల్‌పేట్, మే 11 : బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా శనివారం కార్పొరేటర్ రాసూరి సునీత ఆధ్వర్యంలో మెట్టుగూడలో పార్టీ నాయ కులు పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా పద్మారావునగర్‌లోని బెల్వెదేర్ గార్డెన్స్ అపార్ట్‌మెంట్‌వాసులు బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతు పలికారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. సికింద్రాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి పద్మారావుగౌడ్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్యారడైజ్ వద్ద ప్లకార్డ్‌లు ప్రదర్శిస్తున్న అగర్వాల్ సమాజ్ ప్రతినిధులు

బేగంపేట్ మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అగర్వాల్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు మనీశ్‌కుమార్ అగర్వాల్ కోరారు. శనివారం సికింద్రాబాద్‌లోని అగర్వాల్ సమాజ్ కార్యాలయంలో సమాజ్ ప్రతినిధులతో సమావేశమై ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, పురుషోత్తం అగర్వాల్, అంజన్‌కుమార్, నవీన్‌కుమార్, కపుల్‌చంద్, కాంచన తదితరులు పాల్గొన్నారు.

గెలిపిస్తే కంటోన్మెంట్‌ను అభివృద్ధి చేస్తా..

• కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేశ్

కంటోన్మెంట్/బొల్లారం మే 11: కంటోన్మెంట్‌లో తనను గెలిపిస్తే సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేశ్ అన్నారు. శనివారం కంటోన్మెంట్ కేజీఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నో ఏండ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న ఇండ్ల పట్టాల సమస్యలు, భూ బదాలయింపు, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కంటోన్మెంట్ నియోజకవర్గానికి సుమారు 6వేల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తుచేశారు. పార్లమెంట్ అభ్యర్థిగా సునీత మహేందర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకుడు రాజన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరేందర్‌రెడ్డి, సుధారాణి, బల్వంత్‌రెడ్డి, రవీందర్, సరిత తదితరులు పాల్గొన్నారు.

పజ్జన్నకు మద్దతుగా విస్తృత ప్రచారం

అడ్డగుట్టలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మీశ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

అడ్డగుట్ట, మే 11 : బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీశ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీశ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అడ్డగుట్ట చంద్రయ్య హోటల్ నుంచి ఎ,బీ,సీ,డీ సెక్షన్, వడ్డెరబస్తీ, సాయినగర్, తుకారాంగేట్ మీదుగా లాలాగూడ, శేషాపహాడ్, శాంతినగర్ చౌరస్తా వరకు గులాబీ జెండాలతో భారీ ర్యాలీ తీశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారంలోకి వచ్చిందన్నారు. పదేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణ అభివృద్ధిని విస్మరించిందన్నారు. ఆ రెండు పార్టీలకు ప్రజలకు ఓట్లడిగే హక్కు లేదని, బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు.

తార్నాక డివిజన్‌లో ప్రచారం..

ఉస్మానియా యూనివర్సిటీ : బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్‌కు మద్దతుగా శనివారం బీఆర్ఎస్ నాయకులు తార్నాక డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగి పరిష్కరించే నాయకుడు పజ్జన్నను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సునీల్ ముదిరాజ్, మల్లికార్జున్, శివశంకర్, పరుశురామ్, తదితరులు పాల్గొన్నారు.

తార్నాక డివిజన్‌లో కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ హయాంలో దేశం విధ్వంసం

• బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

మహేంద్రాహిల్స్‌లో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

మారేడ్‌పల్లి, మే 11: కాంగ్రెస్ పార్టీ హయాంలో పంజాబ్, జమ్మూకాశ్మీర్ విధ్వంసమైందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశం ప్రశాంతంగా ఉందని బీజేపీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం మహేంద్రాహిల్స్‌లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఈటల విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కంటోన్మెంట్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు పంచుతున్నారని, ప్రజలంతా ఆ డబ్బులను తీసుకొని బీజేపీకి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏంటో గతంలోనే రేవంత్‌రెడ్డి చెప్పారని.. బోఫోర్స్ స్కామ్, 2జీ స్కామ్‌ల మయం అని ఇలాంటి స్కాంలు కలిగిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. దేశం గర్వించేలా మోదీ పాలన కొనసాగిందన్నారు. దేశానికి పట్టిన కేన్సర్ కాంగ్రెస్ అని అందుకే ఇంకా పేదరికం ఉందన్నారు. కాంట్రవర్సీ స్టేట్మెంట్స్‌కి కేరాఫ్ అడ్రస్ రేవంత్ అన్నారు. హామీలు అమలు చేయమంటే రాహుల్ ప్రధాని అయితే చేస్తానంటున్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. అడ్మినిస్ట్రేషన్ లేదు.. అమిత్‌షా చెప్పినట్లు ఆర్ఆర్ టాక్స్‌కు మీకు శిక్ష తప్పదని ఆయన మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ఏమీ కాక ముందే నేను లీడర్‌ను, చీమల పుట్టలో పాలు చేరినట్లు ఆయన సీఎం అయ్యారని దుయ్యబట్టారు.

ఈ ఎన్నికల్లో కంటోన్మెంట్ ప్రజలు మంచి నిర్ణయం తీసుకుంటారని ఆకాంక్షించారు. సమావేశంలో బీజేపీ కంటోన్మెంట్ నియోజకవర్గ అభ్యర్థి వంశా తిలక్, నాయకులు కొమురయ్య, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.